పాలకుర్తి
# వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు


జనగామ మున్సిపాలిటీపై కలెక్టర్ సమీక్ష 2

సంపుటి : 01 | సంచిక : 287 | వరంగల్ | గురువారం, 20 ఆగస్టు 2026 | పేజీలు : 02

# దయాకర్ రావు అరెస్టు, విడుదల

## రాష్ట్రంలో అరాచక పాలన : మాజీ మంత్రి ఎర్రబెల్లి

**జనగామ, పాలకుర్తి వాణి:**

నర్సంపేట బంద్‌లో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును జనగామ పోలీసులు నెల్లుట్ల బైపాస్ రోడ్డు వద్ద బుధవారం మధ్యాహ్నం అరెస్టు చేశారు. అక్కడి నుంచి జనగామ స్టేషన్‌కు తరలించారు. రోడ్డుపై దయాకర్ రావు నిరసన తెలిపేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు సర్దిజెప్పారు. ఎలాంటి నోటీసులు లేకుండా రాత్రికిరాత్రే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడం సరికాదని ఎర్రబెల్లి వాపోయారు. దయాకర్ రావు స్టేషన్ ఉండగ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన చేపట్టాయి. అనంతరం పోలీసులు దయాకర్ రావు విడుదల చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేను 40 ఏండ్ల నుండి రాజకీయాల్లో ఉన్నా.. ఏడు సార్లు గెలిచాను, వరంగల్‌లో చిన్న మచ్చ కూడా లేదు నన్ను అరెస్ట్ చేయడం ఏంటి అని ప్రశ్నించారు. నర్సంపేటలో కార్యకర్తలకు ధైర్యం చెప్పేందుకు కూడా వెళ్లనివ్వకుండా అరెస్ట్ చేశారు.








WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



పాలకుర్తి వాణి

2

మన పల్లె.. మన ముచ్చట్లు | గురువారం, 20 ఆగస్టు 2026

epaper.palakurthivani.com



# ఇందిరమ్మ ఇల్లు అనేది.. ప్రతి కుటుంబం సొంతింటి కల

## బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన లక్కం కోమలత,నాగరాజు, బొల్లం మల్లేష్ కుటుంబం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, ఉప సర్పంచ్ బత్తిని సురేష్ గౌడ్ పాల్గొని, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బొమ్మెర సర్పంచ్ జిట్టబోయిన రమ్య,ప్రశాంత్, ఉప సర్పంచ్ బత్తిని సురేష్, వార్డు మెంబర్ కొండా శ్రీనుతో పాటు బత్తిని రవి, సుడిగాల సోమయ్య,శివరాత్రి కొమురయ్య, బొల్లం నరేష్, యూత్ నాయకులు జపాలా అనీల్, ఉదుత నరేష్, సుగురు, అనీల్, గురం రవి కుమార్,శోభన్ జోగు ఆంజనేయులు, మంద ప్రవీణ్, కాంగ్రెస్



నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్ తో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి శాశ్వత నివాస సౌకర్యం కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. తమ సొంతింటి కలను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్త ఇల్లు కొత్త ఆశలు కొత్త భవిష్యత్తు! ప్రజల సంక్షేమమే లక్ష్యం - ప్రజా సేవే మా బాధ్యత అని పేర్కొన్నారు.



# మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించాలి

- జనగామ మున్సిపాలిటీపై సమీక్ష
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి :** మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంతో పాటు మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించి, అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జనగామ మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ విభాగాల పనితీరుపై మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి, సమగ్రంగా సమీక్షించారు. వివిధ విభాగాల వారీగా చేపడుతున్న కార్యక్రమాలు, ఆదాయ వనరులు, పన్నుల వసూళ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి నిర్మాణ అనుమతులు, ట్రేడ్ లైసెన్సులు, జనన-మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, సిబ్బంది విధుల నిర్వహణ, తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.




# ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. రాజీవ్ చౌరస్తారో ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో లూయిస్ చిత్రపటానికి నేతలు పూలమాలవేసి సేవలను కొనియాడారు. పితామహుడు లూయిస్ కు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాము, శ్రీనివాస్, పాషా, విష్ణు, ప్రదీప్, రమణ, నాని పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రోత్సాహం

**పాలకుర్తి వాణి, యాదాద్రి భువనగిరి :** కౌమారదశ విద్యార్థుల్లో శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల ఆరోగ్యం-వెల్నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెస్సివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ప్రతినిధులు వి . సోమ నర్సయ్య, అశ్విని, యాదగిరి, నరసింహ రాజు, వెంకటేష్ తెలిపారు. మహిత, యూనిసెఫ్ సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. కౌమారదశలో విద్యార్థుల్లో చోటుచేసుకునే శారీరక, మానసిక, భావోద్వేగ మార్పులపై శాస్త్రీయ అవగాహన కల్పించడం, అపోహలు-అనుమానాలను తొలగించడం, సమస్యలను స్వేచ్ఛగా చర్చించుకునే వాతావరణాన్ని కల్పించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ దశను సానుకూలమైన అభివృద్ధి దశగా విద్యార్థులు అర్థం చేసుకునేలా మార్గదర్శనం చేస్తున్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన, మానసిక ఆరోగ్యం-సంబంధాలపై దృష్టి, పలు కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు తెలిపారు.





Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341